పద్మశ్రీ జగదీశ్ మిట్టల్

## కన్నుమూత



కళారంగానికి విశేష సేవలు

భార్యతో కలిసి హైదరాబాద్‌లో ఆర్ట్ మ్యూజియం ఏర్పాటు

పలువురు ప్రముఖుల నివాళి › 8


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


బుధవారం WEDNESDAY 8.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 194 ‖ వెల (Price) రూ.6.50

నవమి

బుధవారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 5-57. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: నవమి పగలు 2-26 వరకు. నక్షత్రం: అశ్విని సాయంత్రం 4-29 వరకు. వర్జ్యం: పగలు 12-42 నుంచి పగలు 2-13 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 1-32 నుంచి రాత్రి 3-02 వరకు. రాహుకాలం: పగలు 12-22 నుంచి పగలు 1-46 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-00 నుంచి పగలు 12-45 వరకు. అమృతకాలం: ఉదయం 9-41 నుంచి ఉదయం 11-12 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ప్రతి రోజూ 400 లారీలతో ఇసుక రవాణా

# బరాజ్‌ను బలిపెట్టి.. ఇసుక కొల్లగొట్టి!

కాళేశ్వరంపై ఏడుస్తూ.. ఇసుక తోడేస్తూ..

- అన్నారం బరాజ్ దిగువన తవ్వకాలు
- అడ్డగోలుగా తోడేందుకు అనుమతులు
- గోదావరిలో మట్టిరోడ్డు వేసి తవ్వకాలు
- భవిష్యత్తులో బరాజ్‌కు పొంచి ఉన్న ముప్పు
- అధికార పార్టీ కాంట్రాక్టర్ల కోసం నిర్ణయాలు
- ఒక్కో లారీకి రూ.7700 చొప్పున వసూలు
- ప్రతి లారీలో అదనంగా 10 టన్నులు లోడింగ్
- ప్రతిరోజూ సగటున రూ.30.8 లక్షల దందా

వరంగల్, జనవరి 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : తెలంగాణలో సాగు, తాగునీటికి ప్రాణాధారంగా నిలిచేలా గత కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు స్ఫూర్తిని కాంగ్రెస్ అపహాస్యం చేస్తున్నది. ప్రాజెక్టును కాపాడి పంటలకు నీళ్లివ్వాల్సింది పోయి.. ఒక్క పిల్లర్ కుంగితే మొత్తం ప్రాజెక్టే వ్యర్థమని తప్పుడు ప్రచారం చేసి ఇప్పుడు దాని ఉనికినే ప్రశ్నార్థకం చేసింది. మొన్నటి వానకాలంలో బరాజ్‌లలో నీటిని నిల్వ చేయాల్సింది › 11వ పేజీలో

# అగరువనం ఆరగింత!

- భూములపై ఆ ప్రజాప్రతినిధి కన్ను పడితే ఖతమే
- న్యాయం కోసం పోతే పదెకరాలు గుంజుకున్నడు
- అనుచరుల పేరు మీద 40 గుంటలు రిజిస్ట్రేషన్
- కక్కలేక మింగలేక లబోదిబోమంటున్న బాధితుడు

*ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఆ ప్రజాప్రతినిధి కంట పడితే ఎలాంటి భూములైనా ఖతం కావాల్సిందే. సెటిల్‌మెంట్లలో ఆరితేరిన ఆయన దందాల స్టయిలే వేరు. బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేసి లొంగదీసుకోవడం ఆ లీడర్ నైజం. తొలిసారి చట్టసభలోఅడుగు పెట్టిన సదరు నాయకుడు అనతికాలంలోనే భూ దందాలకు తెరలేపారు. అడ్డగోలుగా డబ్బు సంపాదించడమే లక్ష్యంగా భూబకాసురుడి అవతారమెత్తారు. తాజాగా న్యాయం చేయాలని ఆయన దగ్గరికెళ్లి ఓ బాధితుడు వేడుకోగా.. ఆ కేసులో ఆయన ఏకంగా పదెకరాలు అక్రమంగా లాక్కోవడం కొసమెరుపు.*





యాదాద్రి భువనగిరి, జనవరి 7 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాల్లో కీలకంగా ఉన్న ఆ ప్రజాప్రతినిధి భూసెటిల్‌మెంట్లలో రారాజుగా నిలుస్తున్నారు. బీసీ నేతగా చెప్పుకొనే ఆయన తొలుత సావధానంగా చెప్తారని, వినకుంటే తన ప్రతాపం చూపిస్తారనే ప్రచారముంది. వందల కోట్ల సంపాదనే లక్ష్యంగా దందాలు, సెటిల్‌మెంట్లు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. బొమ్మలరామారం-కొండమడుగు మధ్యలో ఓ మార్వాడీకి చెందిన 250 ఎకరాల భూమిని సెటిల్ చేసినట్టు ప్రచారం ఉన్నది. యాదగిరిగుట్ట మండలంలోని ఓ గ్రామంలో రెండెకరాలు అక్రమంగా విక్రయించినట్టు తెలిసింది. ఇలా అనేక విషయాల్లో తలదూర్చి సెటిల్‌మెంట్లు › 11వ పేజీలో





# లబ్ధి లేదు.. లంచం లేదు

- గ్రీన్‌కో సంస్థతో క్విడ్‌ప్రోకో ఆరోపణలన్నీ వట్టివే
- సంస్థ బీఆర్‌ఎస్ బాండ్లు కొన్నది ఏప్రిల్ 2022
- ఫార్ములా-ఈ రేసు జరిగింది ఏడాది తర్వాతే!
- బీజేపీ, కాంగ్రెస్, వైసీపీ, టీఎంసీ సహా పలు పార్టీలకు ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన గ్రీన్‌కో సంస్థ
- ఆ పార్టీలన్నింటితోనూ క్విడ్‌ప్రోకో జరిగినట్టేనా?
- మరి గ్రీన్‌కోకు కాంగ్రెస్ ఒనగూర్చిన లబ్ధి ఏమిటో!

హైదరాబాద్, జనవరి 6 (నమస్తే తెలంగాణ): 'బోడిగుండుకు మోకాలుకు ముడిపెట్టడం' అన్నట్టుగా ఫార్ములా-ఈ కేసులో క్విడ్ ప్రోకో జరిగిందంటూ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది.. చేయిస్తున్నది. ప్రభుత్వ అనుకూల మీడియా సంస్థలు సైతం కనీస ఇంగిత జ్ఞానం ఉపయోగించకుండా కథనాలను వండివార్చేందుకు పోటీ పడుతున్నాయి. ఎలక్టోరల్ బాండ్ల కొనుగోలు.. ఫార్ములా-ఈ రేసు జరిగిన తేదీలను పరిశీలిస్తే కాస్త విషయ పరిజ్ఞానం ఉన్న ఎవరికైనా 'లబ్ధి లేదు.. లంచం లేదు' అని స్పష్టంగా › 2వ పేజీలో

## రెండు నెలలకో కేసు!

- కేటీఆర్‌పై వరుసగా 'అధికార'పెద్దల కుట్రలు
- ఆరు గ్యారెంటీలపై నిలదీస్తే ఆరుసార్లు యత్నం!
- రేసు కేసు కన్నా ముందే ఇరికించే పన్నాగం › 2
- వ్యక్తిగతంగా టార్గెట్ చేసి మంత్రుల దూషణలు



హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో మంగళవారం రాత్రి మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అనిల్ జాదవ్, నాయకులు కర్నె ప్రభాకర్, మెతుకు ఆనంద్, శంకర్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, ఎర్రోళ్ల తదితరులు

# దమ్ముంటే చర్చకు రా రేవంత్!

## జూబ్లీహిల్స్‌లోని నీ ప్యాలెస్‌లో ఈ-రేస్‌పై చర్చకు సిద్ధమా?: కేటీఆర్

- న్యాయవ్యవస్థపై నాకు విశ్వాసం, గౌరవం ఉన్నాయి
- కోర్టు అనుమతిస్తే లాయర్లతో 9న విచారణకు వెళ్తా
- తప్పు చెయ్యలేదు, తలవంచను.. ఈడీ విచారణకూ వెళ్తా
- రోషమున్న తెలంగాణ బిడ్డగా ఏ విచారణకైనా నేను సిద్ధం
- 50 లక్షలతో దొరికినోళ్లకు ప్రతి పనిలో అవినీతే కన్పిస్తది
- కొందరు మంత్రులు తామే జడ్జీలమన్నట్టు శిక్షలేస్తున్నరు
- పొంగులేటి కంపెనీకి కొడంగల్ కాంట్రాక్ట్ క్విడ్‌ప్రోకోనేనా?
- మళ్లీ అధికారంలోకి వస్తం.. ఒక్కొక్కరి లెక్కలు తేలుస్తం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం

> *ఒక కాంట్రాక్టర్ మంత్రిగా. ఇంకో బ్రోకర్ ముఖ్యమంత్రిగా ఉన్నరు. పొంగులేటి ఎవరెవరి దగ్గర రియల్‌ఎస్టేట్ ప్రాజెక్టులు గుంజుకుంటున్నరో.. 30-40శాతం భూమిని ఎలా రాయించుకుంటున్నరో మాకు సమాచారం ఉన్నది. ఫోన్‌ట్యాపింగ్, కాళేశ్వరం, జన్వాడ, హైడ్రా అంటూ ఏడాది నుంచి మా మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఆరంభం మాత్రమే. నాలుగేండ్లలో ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటం. అక్రమ కేసులపై న్యాయవ్యవస్థ వద్దే తేల్చుకుంటం.*
>
> – కేటీఆర్

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ): ఫార్ములా ఈ-కార్ రేస్‌పై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టాలని కోరితే ముఖ్యమంత్రి ఎందుకు పారిపోయారని, రేవంత్‌రెడ్డికి దమ్ముంటే.. ఆయన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో మీడియా సమక్షంలో చర్చ పెడితే తాను రెడీ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. ఆ తర్వాత ఏసీబీ విచారణకైనా, ఈడీ విచారణకైనా సిద్ధమేని స్పష్టంచేశారు. రాజ్యాంగం, న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉన్నదని, తనపై మోపిన అక్రమ కేసులపై న్యాయస్థానాల్లోనే కొట్లాడుతామని › 2వ పేజీలో

## ప్రాథమిక కీపై అభ్యంతరాలకూ ఫీజు వసూలు


అన్ని ప్రవేశ పరీక్షల్లోనూ అమలు చేసే యోచనలో ఉన్నత విద్యా మండలి › 8



› 7

## ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

- 8వ తేదీన ఫలితాల ప్రకటన
- షెడ్యూల్ ప్రకటించిన ఈసీ








### • నీళ్లు రాక తేలిన రాళ్లు



గతంలో ఎన్నడూ లేనివిధంగా యాసంగి సీజన్ ఆరంభంలోనే నీళ్లు లేక గోదావరి నది వెలవెలబోతున్నది. ప్రభుత్వం ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో నది ఇలా రాళ్లుతేలింది. కొల్వాయి, చిన్న కొల్వాయి, రేకులపల్లి, కమ్మునూర్, తాళ్ల ధర్మారం, మంగెళ తదితర గ్రామాల రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం నారు పోసుకొని నాట్లు వేసుకోగా, నీటి లభ్యత లేకపోతే ఎలా గట్టెక్కేదని వాపోతున్నారు.

### • కాలువ పారక కన్నీళ్లు



గోదావరి జలాల కోసం రైతులు కాలువలో కూర్చుని నిరసన తెలిపారు. సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలంలో ఎస్సారెస్పీ కాల్వలు సరైన నిర్వహణ లేక పూడిపోయాయి. వారబందీ పద్ధతిలో గతవారం నీటిని విడుదల చేసినప్పటికీ కంపలు, పూడిక నిండడంతో నీళ్లు పారడం లేదు. పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో విసుగెత్తిన కొమ్మాల రైతులు మంగళవారం మైనర్ కాలువలో కూర్చొని ఇలా నిరసన తెలిపారు.



# తిరగబడిన ఎక్వాయిపల్లి

- రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలో గ్రీన్‌ఫీల్డ్ సర్వేను అడ్డుకున్న రైతులు › 10
- సాగు భూములు సర్కారు లాక్కుంటే తామెలా బతకాలని బాధితుల ఆగ్రహం
- భూమికి భూమి ఇవ్వాలని ముక్తకంఠంతో డిమాండ్... వెనుదిరిగిన అధికారులు
- పంజాగూడ-ఆకుతోటపల్లి మధ్య 21 కిలోమీటర్ల రోడ్డుకు 554 ఎకరాల సేకరణ



## రోడ్డెక్కిన చిన్నకాళేశ్వరం రైతు

- మెయిన్ కెనాల్ కోసం స్థల సేకరణ.. పరిహారం కోసం రైతుల ఆందోళన
- మహిళా రైతు ఆత్మహత్యాయత్నం.. మరో రైతుపై పోలీసుల ప్రతాపం › 10

# 31 మందికి ఫుడ్‌పాయిజన్

## కరీంనగర్ బీసీ గురుకులంలో ఘటన

దవాఖానలో విద్యార్థినులకు చికిత్స.. విచారణ చేపట్టిన అదనపు కలెక్టర్

కరీంనగర్ కలెక్టరేట్, జనవరి 7: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకులంలో ఫుడ్‌పాయిజన్ ఘటన కలకలం రేపింది. సోమవారం రాత్రి భోజనం చేసిన విద్యార్థినుల్లో 31 మంది అర్ధరాత్రి నుంచి అస్వస్థతకు గురయ్యారు. కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా వార్డెన్ ఉమారాణి వారిని సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సోమవారం అర్ధరాత్రి ఒంటి గంట నుంచి మంగళవారం ఉదయం › 10వ పేజీలో



గొడ్డుకారం అన్నమే

## బ్రేక్‌ఫాస్ట్

ఎంజేయూలో ఘటన › 10

## అప్పులబాధతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య › 3

- ఫైనాన్స్‌లో వాహనం కొనుగోలు.. గిరాకీలేక 4 లక్షలకు చేరిన అప్పు
- ఊపిరి తీసిన ఉచిత బస్సు పథకం.. ఏటూరునాగారంలో విషాదం



## హైకోర్టు సీజే అరాధే బదిలీ! › 7

- బాంబే హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్
- సుప్రీంకోర్టు జడ్జిగా వినోద్‌చంద్రన్
- కేంద్రానికి కొలీజియం సిఫారసు

## ఆరోగ్యశ్రీ సేవలు 10 నుంచి బంద్

నెట్‌వర్క్స్ హాస్పిటల్స్ రాష్ట్ర అధ్యక్షుడు రాకేశ్ ప్రకటన › 11